జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 27 | జూన్ | 2025 | పేజీలు: 10

## నేడే సికింద్రాబాద్ శ్రీ జగన్నాథ రథయాత్ర

రేపు ఉదయం తిరిగి ఆలయానికి చేరుకోనున్న రథయాత్ర..



2

# రైల్వే ట్రాక్‌పై కారుతో
# యువతి హల్‌చల్

## అడ్డుకున్న స్థానికులపై దాడికి యత్నం

## రెండు గంటలు రైల్వే ట్రాక్‌పై హంగామా







**చేవెళ్ల, జూన్ 26(ప్రజా జ్యోతి):** జాబు తీసేసారు తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదని మనస్థాపం చెందిన యువతి యువతి రైలు పట్టాలపై కారు నడుపుతూ హల్చల్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హెూమిక సోనీ (32) నానక్ రాంగూడలోని శ్రీనిక ఇన్ హాస్టల్లో ఉంటోంది. గతంలో ఆమె కామ్ జెమినీ అనే సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేసేది. కొన్నాళ్ల కింద ఉద్యోగం పోయింది. అంతేకాదు తన భర్త నుంచి విడాకులు కూడా తీసుకుంది.. ఈ క్రమంలో ఆర్మీ ఆఫీసర్ కావాలనుకుంది. అయితే ఆర్థికంగా ఎలాంటి సోర్స్ లేకపోవడంతో కోచింగ్ కోసం తల్లిదండ్రులను డబ్బులు అడిగింది. అయితే వారు ఎలాంటి ఆర్థిక సాయం అందించక పోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. కారుతో పట్టాలపైకి గురువారం ఉదయం రామచంద్రపురం మండలం నాగులపల్లి వద్ద ..మిగతా 2లో

# మత్తు పదార్థాలతో యువత
# అప్రమత్తంగా ఉండాలి

**శంషాబాద్ డీసీపీ రాజేష్**




### ఆర్జీఐఏ సిఐ బాలరాజు ఆధ్వర్యంలో శంషాబాద్ లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు, భారీ ర్యాలీ

### పాల్గొన్న శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఎసిపి శ్రీకాంత్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాలతో విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ పేర్కొన్నారు. నాశ ముక్త భారత్ ..మిగతా 2లో

## అక్రమ నిర్మాణాలు, పార్కుల ఆక్రయాలపై
# కఠినంగా వ్యవహరించాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 100 రోజుల ప్రణాళిక పై సమీక్ష సమావేశం

### 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలపై చర్చించిన కమిషనర్ శరత్ చంద్ర



**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** అక్రమ నిర్మాణాలు, పార్కుల ఆక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ లో వందరోజుల కార్యచరణ ప్రణాళికపై గురువారం సమీక్ష ..మిగతా 2లో

## ఆక్రమిత స్థలాన్ని కాపాడాలి!

**అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు**



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి:** తాండూరు పట్టణంలోని విజయ విద్యాలయ హై స్కూల్ ప్రాంగణం వద్ద గల సర్వే నెంబర్ 111లో సుమారు రెండు వేల చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న వ్యక్తులను కాపాడలంటూ పలువురు పట్టణవాసులు కోరుతున్నారు.ఇట్టి విషయం పై బుధవారం నాడు తాండూర్ తహశీల్దార్ తార సింగ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు తమదేనంటూ ఆక్ర మించారని గుర్తు చేశారు. అట్టి స్థలంలోఅక్రమంగా నిర్మాణం పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా స్థల వివాదంపై.హైకోర్టులో కేసు కొనసా గుస్తుండ గానే ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడ డం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు. ఇట్టి విషయంపై విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు గడ్డం రవీందర్, లొంక పాండు, యాజ మాన్యం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ నిర్మాణాలు, పార్కుల ఆక్రయాలపై కఠినంగా వ్యవహరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

సమావేశం నిర్వహించిన కమిషనర్ శరత్ చంద్ర. ఈ సమావేశములో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక, త్రాగునీటి వనరులు, ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పాత్రల జారీ, భవన నిర్మాణ అనుమతులు, క్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసులు, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ ల తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాధన, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు, రిపైర్స్, వన మహోత్సవం నందు గల లక్ష్యం ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణలపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే లక్ష్యాలపై కూడా కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. అధికారులందరూ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అక్రమ నిర్మాణాలు, పార్కుల కబ్జాలు, ప్లాస్టిక్ కవర్ల నియంత్రించడంలో కఠినంగా వ్యవహరించి మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, డిఈఓలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ ఇన్స్పెక్టర్,శానిటరీ సిబ్బంది, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై కారుతో యువతి హల్‌చల్

**మొదటి పేజీ తరువాయి...**

పట్టాలపై కారును ఎక్కించింది. అక్కడి నుంచి శంకర్ పల్లి వైపు వెళ్లే మార్గంలో నడుతుపుతుండగా.. రైల్వే సిబ్బంది, స్థానికులు గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా పట్టించుకోకుండా మరింత వేగంగా దాదాపు 7 కి.మీ. మేర దూసుకెళ్లింది. ఆ తర్వాత కొందరు యువకులు ఆమెను కారును అడ్డగించి.. డోర్ తీసే ప్రయత్నం చేయగా.. వారిపై నాన్ చాకుతో దాడికి యత్నించింది. అయినా వదలకుండా ఆమెను కిందకు దింపి.. కారును పక్కకు తొలగించారు. వెంటనే అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది హెూమికను కారు నుంచి బయటకు దింపి, పోలీసులకు అప్పగించారు. ఈ పరిణామాలతో లోకోపైలట్ అప్రమత్తమై రైలు ఆపివేయాల్సి వచ్చింది. దీంతో ఈ రూట్ దాదాపు రెండు గంటల పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. కాగా, పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని.. కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత ఆమె మానసిక పరిస్థితి



బాగా లేదని గుర్తించి చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి... అక్కడి నుంచి



ఉస్మానియా ఆస్పత్రిలో సైకాలజిస్టు వద్దకు వైద్య పరీక్షల కోసం పంపించారు.

# మత్తు పదార్థాలతో యువత అప్రమత్తంగా ఉండాలి



**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమంలో భాగంగా ఆర్జీఐఏ సిఐ బాలరాజు ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహ అద్భుత ఏర్పాటు చేసిన విద్యార్థులకు అవగాహన సదస్సు, భారీ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్.

అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు తీసుకోవడం వల్ల ఎంతోమంది జీవితాలు సర్వ నాశనం అయ్యాయని దాని నుండి మళ్లీ తేరుకోవడానికి చాలా సమయం పడుతుంది అన్నారు. మత్తు పదార్థాలు వాడడం నిషేధమని ఒకవేళ మత్తు పదార్థాలు విక్రయించిన సేవించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఒకసారి మత్తుకు బానిస అయితే అంతా మంచి పేరు కోవడానికి ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని మత్తు పదార్థాలు డ్రగ్స్ ధర కూడా చాలా ఎక్కువ అన్నారు దాని కొనుగోలు చేయడానికి ఎంతో మంది యువత దొంగతనాలు చేసి జైలు పాలైన ఘటనలు ఎన్ని ఉన్నాయన్నారు. యువత అంతా డ్రగ్స్ మొత్తం పదార్థాలకు దూరంగా ఉండాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా డ్రగ్స్




రహిత రాష్ట్రంగా చేయడానికి దృఢ సంకల్పంతో ఉందన్నారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ పై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ ను నివారించేందుకు ప్రతి పాఠశాల ప్రతి కాలేజీలలో ఆంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ వాడుతున్నట్లు విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 కు ఫోన్ చేసి, లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు. భావితరాల భవిష్యత్తుకు మీరే పునాదులు సమాజంలో బాధ్యతాయుతంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ సిఐ బాలరాజు, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ ప్రమోద్, ఎస్సైలు ఎస్సైలు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సికింద్రాబాద్ శ్రీ జగన్నాథ రథయాత్ర

**రేపు ఉదయం తిరిగి ఆలయానికి చేరుకోనున్న రథయాత్ర..**



**సనత్ నగర్,జూన్26(ప్రజాజ్యోతి):** ప్రతి ఏడాది జగన్నాథ పూరిలోని రథయాత్రతో సమానంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవతల కోసం రథయాత్రనుశ్రీ జగన్నాథ స్వామి రాంగోపాల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామి రాంగోపాల్ ట్రస్ట్ వ్యవస్థాపక కుటుంబ ట్రస్టీ.. శ్రీ పురుషోత్తం మలాని మాట్లాడుతూ గత 130 సంవత్సరాలుగా సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని జగన్నాథ ఆలయం నుండి ఈ రథయాత్రను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. "జగన్నాథుడి వార్షిక రథోత్సవాన్ని తిలికిస్తూ దర్శించుకోవడానికి సికింద్రాబాద్ - హైదరాబాద్ నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ రథయాత్ర నేపథ్యంలో పేర్కొన్న సమయాలను గమనించి, తదనుగుణంగా దర్శనం ప్లాన్ చేసుకోవాలని భక్తులందరిని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో దర్శనం కోసం ఆలయ ద్వారాలు ఉదయం 6:15 గంటలకు తెరిచి మధ్యాహ్నం 1:00 గంటలకు మూసివేయబడతాయి. ఆ తర్వాత, రథయాత్ర ఊరేగింపు సాయంత్రం 4:00 గంటలకు ఆలయం నుండి ప్రారంభమై జనరల్ బజార్ నుండి కొనసాగి., సాయంత్రం 6:30 నుండి రాత్రి 11:00 వరకు ఎం జి రోడ్ కి చేరుకుంటుంది. ఆ తర్వాత రాణిగంజ్‌లోని హిల్ స్ట్రీట్ నుండి వెళ్లి మరుసటి రోజు ఉదయం 4:00 గంటలకు ఆలయానికి తిరిగి చేరుకుంటుందని అన్నారు.

# కొత్తపల్లిలో ఘనంగా ఉత్తమ డిఆర్పీలను సన్మానం

**ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రామచందర్,ప్రధానోపాధ్యాయుడు జి.రవికుమార్**



చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 26 : వికారాబాద్ జిల్లా చౌదవరం మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో వేసవి సెలవులలో పాఠశాల ఉపాధ్యాయులకు విషయాల వారీగా శిక్షణ కార్యక్రమం లో భాగంగా కొత్తపల్లి పాఠశాల నుండి శ్రీ బి.శేఖర్ (తెలుగు ఉపాధ్యాయులు)మరియు శ్రీ రమేష్ ( గణిత ఉపాధ్యాయులు) డిఆర్పీలుగా వెళ్లి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అత్యుత్తమ శిక్షణను అందించినందుకు మన జిల్లా విద్యాధికారి శ్రీమతి రేణుకా దేవి గారిచే సన్మానం పొందడం జరిగింది. జిల్లా పరిషత్ కొత్తపల్లి పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో శిక్షకులుగా పాల్గొనడం అందరిచే ప్రశంసలు అందుకోవడం పాఠశాల కి గర్వకారణం.. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి రవికుమార్ గారు మరియు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ రామచందర్ ఇద్దరు ఉపాధ్యాయులను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రవికుమార్ గారు మాట్లాడుతూ ఇంతటి ఘనతను సాధించిన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఉండడం పాఠశాలకే గర్వకారణం అని కొనియాడారు. మండల విద్యాధికారి శ్రీ రామచందర్ గారు ఇద్దరు ఉపాధ్యాయులను ప్రశంసించడం జరిగింది అంతేకాక ఇట్టి కార్యక్రమంలో తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయిని (ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి) శ్రీమతి రేష్మ గారిని సన్మానించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండడమే కాకుండా ఎల్లవేళలా పాఠశాల అభివృద్ధి ,విద్యార్థుల అభివృద్ధికి, పాటుపడే ఉపాధ్యాయులు ఉంటారని అందరూ కూడా ప్రభుత్వ బడిలో చదవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. సన్మాన గ్రహీతలు బి శేఖర్ గారు మరియు ఎస్ రమేష్ గారు కష్టపడే తత్వం సాధించాలని దృఢనిశ్చయముంటే ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ విజయ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ జి వెంకటేష్,జి.రమేష్ కుమార్ మరియు బాలకృష్ణ,లక్ష్మణ్ మరియు కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి లక్ష్మీ మరియు అన్నమయ్య గారు రాజశేఖర్,రేష్మ పాల్గొనడం జరిగింది.

# తాండూర్‌లో ప్రపంచ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం

**ఆరోగ్యాలను దెబ్బతీసే ఏ విధమైన డ్రగ్స్ వాడొద్దు**

**ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్**





తాండూర్ జూన్ 26 ప్రజా జ్యోతి:- తాండూర్లో ప్రపంచ మాదకద్రవేల వ్యతిరేక దినోత్సవాన్ని తెలంగాణ అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో చైతన్య కళాశాలలో రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం రోజు మాదకద్రవ్యాలను ఎవ్వరైనా వినియోగిస్తే కలిగే దుష్ప్రభావాలను గురించి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తాండూర్ సబ్ డివిజన్ అబ్కారీ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలగంగాధర్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడే డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ వాడకూడదని సూచించారు, అదేవిధంగా యువత మాదకద్రవ్యాలు వినియో గించమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామని చెప్పారు. మీ చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ మరే ఇతర మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన కూడ ఇతర ప్రాంతాలకు రవాణా చేసిన అబ్కారి శాఖ పోలీస్ లకు సమాచారం ఇవ్వడం కోసం సెల్ నంబర్ 8712658754 కు వెంటనే సమాచారం అందించగలరని కోరారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, అబ్కారీ ఎస్సైలు నిజాముద్దీన్, ఆదిశేషురెడ్డి, సిబ్బంది రాజేందర్, రవి కిషోర్, కృష్ణ, భీమయ్య, సతీష్ లు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి





కొడంగల్ జూన్ 26 ప్రజా జ్యోతి న్యూస్: మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత కృషి చేయాలని సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సైలు జివి. సత్యనారాయణ, రవి గౌడ్ లు అన్నారు, గురువారం కోడంగల్ లో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పు%రస్కరించుకొని పట్టణంలో విద్యార్థులతో పోలీసులు ర్యాలీ నిర్వహించారు, సీఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు, అనంతరం రెడ్డి బస్పి రెడ్డి ఫంక్షన్ హాల్ లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత చిన్న వయస్సులోనే అలవాటు పడుతూ ఉజ్వల భవిష్యత్ను నాశనం చేసుకుంటున్నారన్నారు, దేశాన్ని పెనుభూతంగా మారుస్తున్న మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలని, ఎవరైనా మాదకద్రవ్యాలు అమ్మినా, కొన్నా సమాచారం అందించాలని అన్నారు,యువత బాగా చదువుకుని జీవితంలో రాణించాలని సూచించారు. బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి వారి కుటుంబీకులను ఇబ్బందుల పాలు చేయవద్దని ఆయన సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు విక్రయించినట్లు తెలిసినా, ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో ఎన్నో అనారోగ్య సమస్యలు

**ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం**

**ప్రజలకు అవగాహన కల్పించిన కరన్ కోట్ పోలీసులు**

**డ్రగ్స్ మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి**



తాండూర్ జూన్ 26 ప్రజా జ్యోతి :- మత్తు పదార్థాల వినియోగంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ల సమక్షంలో విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాదకద్రవ్యాలపై అనేక విధాలుగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేటి పరిస్థితులు చాలావరకు మత్తు పదార్థాలు వినియోగించడం తగ్గిందన్నారు. మాదకద్రవ్యాల వాడకం ఇతర ప్రాంతాలకు తరలించడం వంటివి నేరమన్నారు విద్యార్థులు కూడా మదకద్రవ్యాలు ఏ రూపంలో వస్తాయో అనేది అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం

**డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఫీయా ఖానం**



కొడంగల్ జూన్ 26 ప్రజా జ్యోతి న్యూస్ : మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం అవుతాయని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఫీయా ఖానం కోరారు, గురువారం ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఇన్చార్జ్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యపై దృష్టి కేంద్రీకరించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి.కోఆర్డినేటర్ టి.రాంబాబు.అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.ఎస్.ఎస్ పిఒ.సోమ్లా, అధ్యాపక.అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**పరిగి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గురువారం పరిగి మునిసిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని తెలియజేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఆత్మగౌరవం అని తెలియజేశారు. పరిగి నియోజకవర్గంలో ఇల్లు లేని ఏ కుటుంబం లేకుండా చేయడమే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి అలాగే సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యూబ్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నరసింహులు, శ్రీనివాస్, నజీర్, ఎజాజ్, హరి చందర్ యువజన కాంగ్రెస్ నాయకులు జగన్ రామకృష్ణారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన భారత దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి.

**వామపక్ష కార్మిక సంఘాలు**



**కుత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత దేశ వ్యాప్తంగా జులై 9న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎండీ.షబ్బీర్ అలీకి ఇవ్వడం జరిగింది. నోటీసుతో పాటు కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ మూడో సారి భారత దేశ ప్రధానిగా ఎన్నికైన తరువాత దేశ వ్యాప్తంగా వున్న ప్రభుత్వ సంస్థలను ప్రవేటికరణ చేసి ఆధాని, అంబానీలకు దోసిపెట్టే పనిలో భాగంగా దేశ వ్యాప్తంగా కార్మికుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడు అని వాటిని నిరసిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు బదులుగా 4 లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని దేశ సమ్మె అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు అని వారు అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు ప్రతి సంవత్సరం ఇచ్చే సబ్బులు, చెప్పులు, నూనె డబ్బలు, బట్టలు, చేతికి వేసుకునే గ్లౌజులు , రైన్కోట్లు, వెంటనే ఇవ్వాలని వారు డిమైండు చేశారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గత పాలకవర్గ సభ్యులను ఒకరకంగా ప్రతి రోజు ప్రజా, కార్మికవర్గాల కోసం పోరాటం చేసే నాయకులును ఒక రకంగా చూస్తున్నాడు అని అన్నారు. షబ్బీర్ అలీ మీ లావాదేవిలు మీకు ఉండవచ్చు కానీ నిరంతరం పేదప్రజలు, కార్మికుల, కర్షకుల కోసం పోరాడే వారికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారికి గుర్తు చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక నాయకులు రవి, పెంటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా

# తల్లిదండ్రులు పర్యవేక్షించాలి

**మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,**

**చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి,**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రారంభించిన వికారాబాద్ రూరల్ సిఐ రాఘు రాములు,**





**ధారూర్ జూన్ 26(ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వికారాబాద్ రూరల్ సిఐ రాఘురాములు,ధారూర్ ఎస్ఐ బి,అనిత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వికారాబాద్ రూరల్ సిఐ రాఘురాములు మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు,మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని,చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.నేటి యువత రేపటి భావి భారత పౌరులని, కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులై దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సిఐ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు,గుట్కా,గంజాయి, మాదక ద్రవ్యాలు,సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని,ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.అనంతరం ఎస్ఐ బి, అనిత మాట్లాడుతూ...బారత దేశానికి యువత పట్టు కొమ్మ లాంటివారని,యువత ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబము దేశం బాగుపడు తుందని విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం,క్రమశిక్షణ చాలా కీలకమని,వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని పేర్కొన్నారు. తల్లి దండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని,మాదక ద్రవ్యాలు వాడటం వల్ల చెడు జరుగుతుందని మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని,ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంగమేశ్వర్,పోలీస్ సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాసరెడ్డి**

**సత్యనారాయణ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు**







**బషీరాబాద్ జూన్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచెడు గుర్రాల అనంతమ్మ ఫంక్షణాల్లో గురువారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఓఎల్ సీఈవోబుయ్యాని శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి,ఘనంగా శాలువా గజమాలతో సన్మానించి కేక్ తిను పిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో పలువురు రాజకీయ నాయకులు భారీగా తరలివచ్చారు ప్రజా ప్రతినిధులు, బొకేలు, మెయిన్ ట్స్, పుష్పగుచ్చులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,ఏం సి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అనూఫ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, మాజీ యూత్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది, సొసైటీ బ్యాంకు సిబ్బంది,శ్రావణ్ కుమార్, నాగప్ప ,సంగారెడ్డి,ఆర్ఎంపీ డాక్టర్ నరసింహ, విలేకరులు,అనిల్ , బాలకృష్ణ, నర్సింలు,పలువురు ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు కోసం గ్రామస్తుల వినతి



**కొడంగల్ జూన్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** బాలంపేట నుండి అల్లాపూర్ మీదుగా దౌల్తాబాద్ కు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి అల్లాపూర్ గ్రామస్తులు మెమోరండం అందించారు, కోడంగల్ లోని కాడ కార్యాలయంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మెమోరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం బాలంపేట్ నుండి అల్లాపూర్ మీదుగా దౌల్తాబాద్ మండల కేంద్రం వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు, బీటీ రోడ్డు లేక దౌల్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లాలన్న అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు, నిత్యం బాలంపేట్ గ్రామానికి విద్యార్థులు, ప్రజలు వెళ్తుంటారని రోడ్డు లేక నాన అవస్థలు పడవలసి వస్తుందన్నారు, వర్షకాలం వచ్చిందంటే అల్లాపూర్ గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లాలన్న, ఇటు బాలం పేట్ కు వెళ్లాలన్న బాధ వర్ణనాతీతమన్నారు, వర్షాకాలం వచ్చిందంటే ప్రయాణికులకు ప్రాణ సంకటమె అన్నారు,వర్షం పడితే మట్టిరోడ్డు వెంట నడిచేందుకు కూడా ఇబ్బంది అన్నారు, ప్రభుత్వం అనేక గ్రామాలకు రోడ్లు మంజూరు చేసిందని దౌల్తాబాద్ నుండి అల్లాపూర్ మీదుగా బాలంపేట్ సబ్ స్టేషన్ వరకు రోడ్డు నిర్మించాలని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి కోరాగ, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు భగవంత్. అల్లాపూర్ గ్రామస్తులు వీరప్ప. రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ ఛైర్మన్‌గా నియమితులైన

# గడ్డం శ్రీనివాస్ యాదవ్

### ఘనంగా సన్మానించిన భేరి రామ్ చందర్ యాదవ్ బృందం

శేరిలింగంపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ కాంటెస్ట్ ఎంపీ ప్రముఖ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్న యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ తెలంగాణ రాష్ట్రం బిసి ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా వీరి రామచంద్ర యాదవ్ మాట్లాడ తూ.. గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్న పేరు మీద గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య పరంగా సహజ సహకా రాలు అందిస్తున్నారు.యువత విద్య వైద్య ఆరోగ్య వ్యాపార రంగాలతో పాటు రాజకీయ రంగాల్లో కూడా రాణించాలని యువతకు రాజకీయ శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. పైల్వాన్లకు ప్రభుత్వం నుండి అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వానికి కోరినారు గ్రామీణ ప్రాంతం క్రీడాకారులకు పైల్వాన్లకు అన్ని విధాల ప్రభుత్వాలు ఆదుకోవాలని అసోసియేషన్ సభ్యులను కోరారు.



గడ్డం శ్రీనివాస్ యాదవ్ హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసి యాదవుల సత్తా చాటారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్న గొప్ప నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి యాదవ్ మరియు మాజీ ఎంపీ మాజీ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు గొప్ప పైల్వానైనా అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్, మెల్ల రెడ్డి కూడా శీను యాదవ్ పైల్వాన్, గరిగే శ్రీనివాస్ యాదవ్, పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించడం జరిగింది ఈ సన్మాన సభ సందర్భంగా మేకల రాములు యాదవ్ ప్రసంగిస్తూ పది కాలాలపాటు నూరేళ్లు చల్లగా బ్రతకాలని ప్రజాసేవ చేయాలని ఆశీర్వదించడం జరిగింది బేరీ రామచంద్ర యాదవ్ తన సందేశంలో శ్రీనివాస్ యాదవ్ గారిని శు భాకాంక్షలు తెలియజేస్తూ గొప్ప పదవులు పొంది సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అంతకుముందు స్వాగత ఉపన్యాసంలో ముఖ్య అతిథులను అభిమానులందరికీ స్వాగతం పలుకుతూ హైదరాబాద్ నా గుండెకాయ అని హైదరాబాద్ కోసం ప్రజల కోసం ఏమైనా సేవ చేస్తానని గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రసంగించారు అసోసియేషన్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ మీకోసం నేను సేవ చేయటానికి సిద్ధంగా ఉన్నాను ఎలాంటి సమస్య ఉన్న నా దగ్గరికి తీసుకొని రండి అని పైల్వాన్ల ఉద్దేశించి చెప్పడం జరిగింది ముఖ్యంగా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పైల్వాన్లు ఇతర జిల్లాల నుండి కూడా ప్రజలు పెద్దలు అభిమానులు శ్రీనివాస్ యాదవ్ అసోసియేషన్ హైందవ విద్యాసంస్థల సిబ్బంది చాలామంది పాల్గొని అనేక అనేక విధాల ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యంపై సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు



శేరిలింగంపల్లి,జూన్ 26(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం, వికసిత్ భారత్ లక్ష్యంపై కార్యశాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ కార్యశాల ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి జాయింట్ కన్వీనర్ మియాపూర్ మని భూషణ్ ,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ స్రవంతి సీనియర్ నాయకులు మనోహర్ కుమారస్వామి నారాయణరెడ్డి ఆకుల మహేష్ మాణిక్యరావు గుండె గణేష్ ముదిరాజ్,నాగులు,శ్రీశైలం, పట్టాభిరామ్,చందు,కిరణ్ కుమార్, నరసింహారాజు విద్యా పాండే విజేందర్ సింగ్ రవి గౌడ్ డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరకు మౌలిక వసతులు కల్పించాలి.

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కు వినతి



శామీర్ పేట్, జూన్ 26,(ప్రజాజ్యోతి) ఉద్దెమర్రి లో బోనాల పండగకు కనీస మౌళిక వసతులు కల్పించాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటి స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వర్రావుకు మాజీ సర్పంచ్ దోసకాయలు వెంకటేష్ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్దెమర్రి వార్డు కార్యాలయంలో వచ్చే నెల 13న బోనాల జాతర పండగ ఉన్నందున గ్రామంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు, రోడ్డు వసతి కల్పించాలని అన్నారు. జాతర సందర్భంగా పలు ఆలయాల వద్ద పారిశు ద్య సేవలు చేపట్టాలని ప్రత్యేకాధికారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, శోభారాణి, మోహన్ సింగ్,గ్రామ మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా,ప్రవీణ్ యాదవ్, ఏటావాలి లక్ష్మయ్య,తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

### నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి

### నార్సింగి లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై విద్యార్థులచే అవగాహన

### పాల్గొన్న నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని నర్స్ కి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులచే తడి చెత్త పొడి చెత్త, హానికర చెత్త పై ప్రాక్టికల్ గా అవగాహన కల్పించిన మున్సిపల్ సిబ్బంది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తరలిన నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త హానికరమైన చిత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించడం వల్ల ఇండ్లలోని తల్లిదండ్రులకు విద్యార్థులు వివరించడం జరుగుతుందన్నారు. దీనివల్ల అవగాహన లేని వారికి కూడా విద్యార్థులు తెలియజేయడం వలన మరింత చైతన్యం వస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా










రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు, శానిటరీ జవాన్లు,వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,జూన్ 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సహాయాన్ని లబ్దిదారులకు చెక్కులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు తాత్కాలిక ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనం. మానవతా దృక్పథంతో ఈ సహాయం పొందిన ప్రతి కుటుంబానికి ఇది కొంత ఊరటను ఇస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొరపల్లి పరుశురాములు డాన్ వెంకట్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,లబ్దిదారుల కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన డివీఆర్,ఆగిరెడ్డి



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను గురువారం చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ శాలువాతో సన్మానించారు. చేవెళ్ల కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీకి మెరుగైన సేవలు అందించి అభివృద్ధిలో ముందుకు సాగేలా కృషి చేయాలన్నారు. పట్టణ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగారి రాములు, చెవిల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నాయకులు జగన్ గౌడ్ పాల్గొన్నారు.

# కుమ్మరి బాలరాజు మృతి పార్టీకి తీరని లోటు

## బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** కుమ్మరి బాలరాజు మృతి పార్టీకి తీరని లోటుఅని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి బాలరాజు గురువారం హఠాత్ మరణం చెందడంతో ఆయన భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తిక్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలరాజ్ మృతి పార్టీకే కాకుండా బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి కూడా తీరని లోటు అన్నారు. హుడా కాలనీలో పార్టీ బలోపేతంలో ఆయన కృషి ఎంతైనా ఉందన్నారు. హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొనమల భారతమ్మ, నాయకులు చిన్న గండు రాజేందర్, వెంకట్ రెడ్డి, కొనమల శ్రీనివాస్, హనుమంత్ ముదిరాజ్, కావలి సతీష్, శ్రీకాంత్, పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం విజయవంతం




## ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతున్నాము.

**కుత్బుల్లాపూర్ జూన్ 26: ప్రజా జ్యోతి** అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఇంప్లిమెంటేషన్ చేయాలి.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న దళిత గిరిజన ఆదివాసి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించు కొనుటకు 25 లక్షల రూపాయలను అందించాలి.గత ప్రభుత్వం దళిత బంధు లబ్ధిదారులకు బ్యాంకులో జమ చేసిన, ఫ్రీజింగ్ లో ఉన్న డబ్బులను లబ్ధిదారులకు వెంటనే అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి.చేవెళ్ల ఎస్ సి, ఎస్ టీ డిక్లరేషన్ లో ప్రకటించిన 12 అంశాలను వెంటనే అమలు పరచి దళిత గిరిజన ఆదివాసి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేయాలని పై అంశాలను తీర్మానాలను చేయడం జరిగింది.. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం చేవెళ్ల ఎస్ సి, ఎస్ టీ డిక్లరేషన్ పై సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత గిరిజన ఆదివాసి జె ఏ సి నాయకులు, మహా ఎమ్మార్పిస్ వ్యవస్థాపక అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ, భారత జాతీయ ఎరుకల కులవృత్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కండెల వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కు ముందు ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల లోపు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజన ఆదివాసి ప్రజల ను ఏకం చేసి పోరాటానికి సిద్దం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు జన్ను కనుకరాజ్, తెలంగాణ ప్రైవేటు ఉద్యోగస్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు,తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ గడ్డ యాదయ్య మాదిగ, ఎస్ సి, ఎస్ టీ ఐక్యవేదిక ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ ముంజగల్ల విజయ్ కుమార్ అరుంధతీయ బందుసేవ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి వెంకటేశ్వర ప్రసాద్, మాదిగ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినపాటి రజని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కళ్లేపెల్లి రవి, పెర్క రాజమల్లు,తెలంగాణ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు ఉప్పులేటి రాజేందర్, టాస్ రాష్ట్ర అధ్యక్షులు బొర్గి సంజీవ్, తెలంగాణ రాష్ట్ర జై భీమ్ సేవా సంఘం జనరల్ సెక్రటరీ బేతి విజయ్ కుమార్, జై భీమ్ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు మంచింటి అంజన్న, తెలంగాణ దళిత బహుజన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల కరుణాకర్, మహా ఎంఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ, మహా ఎంఆర్పిఎస్ మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ,మాడగాని లింగయ్య, శారద,భాగ్యమ్మ, తరుణ్, వనం సుందర్,వనం గంగయ్య, గంగాధర్, వీరన్న,అంజయ్య, జగన్నాథం, శ్రీను. తదితరులు పాల్గొన్నారు,

# భారత్‌లోని కజకిస్తాన్ రాయబారితో నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మర్యాదపూర్వక కలయిక

**శేరిలింగంపల్లి,జూన్ (ప్రజాజ్యోతి):** భారత్‌లో కజకిస్తాన్ రాయబారిగా ఇటీవల నియమితులైన అజమత్ యేస్కరాయేవ్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఇటీవల అస్తానా (కజకిస్తాన్) పర్యటన వివరాలు తెలిపారు.అక్కడి సీనియర్ ప్రభుత్వ అధికారులతో జరిగిన సమావేశాలు, భారత్ – కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాలలో ప్రత్యేకంగా తెలంగాణ – కజకిస్తాన్ మధ్య సంబంధాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. హైదరాబాద్ – అల్మాటీ మధ్య ప్రత్యక్ష విమాన సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించారు. దీని వల్ల రెండు దేశాల మధ్య విమాన రవాణా, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.కజకిస్తాన్ పౌరులకు హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి వైద్య సేవలు, హాస్పిటల్స్ కు సులభంగా చేరుకునే



వీలుండడం ద్వారా మెడికల్ టూరిజం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఇతర దేశాల రోగులు హైదరాబాద్ వైద్య సేవలపై విశ్వాసం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యక్ష విమాన సౌకర్యం వల్ల ఎగుమతులు, దిగుమతుల సులభతరమవడంతో వాణిజ్య సంబంధాలు బలపడతాయన్నారు. తద్వారా ఆర్థిక వృద్ధి, వాణిజ్య సహకారానికి బలమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. భారతీయ హాస్పిటల్స్, హోటళ్ళు, ఔషధ సంస్థలు, మౌలిక సదుపాయాల రంగంలో ఉన్న టెక్నాలజీ సంస్థలు కజకిస్తాన్‌లో తమ సేవలను విస్తరించేందుకు అవకాశం ఉందన్నారు.భారత్‌లోని మైనింగ్ సంస్థలు కజకిస్తాన్‌లో ఉన్న ఖనిజ వనరుల రంగంలో పెట్టుబడులు,భాగస్వామ్యం ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి అమలుకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కృషిని ప్రశంసిస్తూ సంబంధిత అధికారులతో చర్చలు జరిపే దశలో పూర్తి సహకారం అందిస్తానని రాయబారి హామీ ఇచ్చారు. భారత్ – కజకిస్తాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలపరిచే దిశగా చేసిన కృషికి గుర్తింపుగా కజకిస్తాన్ రాయబారి అజమత్ యేస్కరాయేవ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు 'డిప్లోమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సమయంలో రాయభారిని హైదరాబాద్ పర్యటనకు ఆహ్వానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే

# రైతులకు భరోసా

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్

**శంషాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, శేఖర్ యాదవ్,మైలారం సులోచన**



**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు భరోసా అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా గురువారం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, నాయకులు గడ్డం శేఖర్ యాదవ్, మైలారం సులోచన, సంజయ్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాల రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా కేవలం 9 రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంటు అందించడమే కాకుండా, ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.



తెలంగాణలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతు భరోసాలకు ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం విజయ శేఖర్ యాదవ్, అశోక్, గణేష్ నాయక్, బొబ్బిలి కృష్ణ, బొబ్బిలి శేఖర్, తాజ్ బాబా, రమేష్, నరసింహ, రవీందర్ నాయక్, శేఖర్ గుప్తా, రవి నాయక్, నరసింహ, భాస్కర్ రెడ్డి, రాములు నాయక్, జగన్నాథం, లింగం గౌడ్, మల్లేష్ యాదవ్, ఉమామహేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీరాములు, రాకేష్, పాండు, ప్రభాకర్, ఇంద్రసేన, జగదీష్, ప్రభు చారి, ప్రసాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి....ఎర్ర యాకన్న




**కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న కోరారు. బుధవారం రోజు హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నిలువుటద్దం నాగరాజు దరఖాస్తును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్యంతో మృతి చెందిన, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వ నుండి ఆదుకోవాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎవరికీ కూడా పెన్షన్స్ కానీ, సహాయం కానీ నిలిపి వేయలేదని, ఒకవేళ ఐదు సంవత్సరాలు పూర్తయిన వారికి రావని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా జూలై 4న జురాసిక్ వరల్డ్ రీబర్త్ విడుదల



**హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** జురాసిక్ వరల్డ్ రీబర్త్ ఈ జూలై 4న భారత దేశంలో అలాగే ప్రపంచ వ్యాప్తంగా జూలై 2న విడుదల కానుందని యూనివర్సల్ పిక్చర్స్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ చేయబడే ఈ చిత్రం ఐకానిక్ జురాసిక్ సాగాలో తదుపరి ఉత్కంఠభరితమైన అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మీ అవార్డు గ్రహీత గారెత్ ఎడ్వర్డ్స్ దర్శకత్వం వహించిన, స్కార్లెట్ జాన్సన్, జోనాథన్ బెయిలీ, మహర్షలా అలీ మరియు మరిన్నింటితో సహా అద్భుతమైన తారాగణం నటించిన ఈ చిత్రం జురాసిక్ విశ్వం యొక్క కొత్త యుగంలోకి ప్రవేశించే ఉత్కంఠభరితమైన సినిమా అనుభవాన్ని హామీ ఇస్తుందన్నారు. అద్భుతమైన విజువల్స్, అధిక-స్టేక్స్ సాహసం, ఫ్రాంచైజీని పునర్నిర్వచించే తాజా కథనంతో, జురాసిక్ వరల్డ్ రీబర్త్ 2025లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. నా కూతురు నిజంగా చూడగలిగే దానిలో ఉండే అవకాశం లభించినందుకు ఎంతో సంతోషిస్తున్నానని మహర్షలా అలీ జురాసిక్ వరల్డ్ రీబర్త్‌లో డంకన్ కిన్‌కైడ్ పాత్ర తనను ఆకర్షించిన దాని గురించి తన భావాలు పంచుకున్నారు.

## పేమెంట్స్ సొల్యూషన్స్ వ్యాపారాన్ని విస్తరించడానికి థామస్ కుక్ ఇండియా

### ముత్తూట్ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి




**శేరిలింగంపల్లి,జూన్ 26 (ప్రజాజ్యోతి)** భారతదేశంలోని ప్రముఖ ఓమ్నిఛానల్ ఫారెక్స్ సేవల సంస్థ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, భారతదేశంలోని అతిపెద్ద ఆర్థిక సేవల సమ్మేళనాలలో ఒకటైన ముత్తూట్ గ్రూప్ యొక్క విదేశీ మారక విభాగమైన ముత్తూట్ ఫారెక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది, దీని ద్వారా దాని బోర్డర్‌లెస్ ట్రావెల్ కార్డ్ (భారతదేశం యొక్క అవుట్‌బౌండ్ విశ్రాంతి ప్రయాణికులకు స్మార్ట్, సురక్షితమైన,అనుకూలమైన పరిష్కారం) మరియు స్టడీ బడ్డీ కార్డ్ (విదేశాలలో చదువుతున్న భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది) పరిధిని విస్తరించవచ్చు.ఈ సహకారం ద్వారా,ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులు రెండూ ఇప్పుడు ముత్తూట్ యొక్క 7,000ం శాఖల విస్తృత నెట్‌వర్క్‌లో అందుబాటులో ఉంటాయి,వీటిలో 43 పూర్తి స్థాయి ఫారెక్స్ శాఖలు -

భారతదేశంలోని మెట్రోలు, మినీ-మెట్రోలు మరియు టైర్ 2-4 సోర్స్ మార్కెట్లలో ఉన్నాయి.థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దీపేష్ వర్మ మాట్లాడుతూ...థామస్ కుక్ ఇండియాలో,మా ఫారెక్స్ కార్డ్ సొల్యూషన్‌లను మా కస్టమర్లకు సజావుగా, సజావుగా,ప్రతిఫలదాయకంగా అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.ముత్తూట్ గ్రూప్‌తో చేతులు కలపడం ద్వారా,భారతదేశంలోని టైర్ 1-4 సోర్స్ మార్కెట్‌లలో ముత్తూట్ యొక్క విస్తృత నెట్‌వర్క్‌తో ప్రయాణం మరియు ఫారెక్స్‌లో మా నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాము.ఈ భాగస్వామ్యం ద్వారా,భారతదేశంలోని మెట్రోలు మరియు ప్రాంతీయ మార్కెట్‌లలో మా బోర్డర్‌లెస్ ట్రావెల్ స్టడీ బడ్డీ కార్డులను వినియోగదారులకు దగ్గరగా తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము,అంతర్జాతీయ ప్రయాణం మరియు విదేశాలలో అధ్యయనం మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము

## సిని నటి ఎమ్మెల్సీ విజయశాంతి ని కలిసిన ఐయన్ టియుసి అధ్యక్షులు కర్కనాగరాజు



కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి) : ఇటీవల శాసన మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సిని నటి ఎమ్మెల్సీ విజయశాంతి ని కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ లీడర్స్ గా కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటె తనని సంప్రదించాలని ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్మికులకు, పేద ప్రజలకు అండగా ఉంటుంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణ, ఆఫీస్ కోర్డినేటర్ కే.సురేష్, జాయింట్ సెక్రెటరీస్ నాగార్జున, యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక కాలేజీలో
# పే స్కేల్స్ లేవు అసలు పే అనేదే లేదు

**టీ.జీ.ఏ.ఎఫ్.ఆర్.సీకి తప్పుడు నివేదికలు : ఫారం 16, 26ఏఎస్ లో ఏముంది?**

**క్యాడర్ రేషియో 1:2:6 అమలు చేయడం లేదు : కొత్త కోర్సులకు అధ్యాపకులే లేరు**

**వేతన సంఘ జీతాలు (పే స్కేల్స్) చెల్లించడం లేదని వాపోతున్న ఉద్యోగులు**

**తెలంగాణ స్కూల్స్, టెక్నీకల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్**



హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) : పే స్కేల్స్ చెల్లిస్తున్నారా లేదా అని పోల్ పెడితే అందులో పాల్గొన్న ఫ్యాకల్టీ చాలా మంది పే స్కేల్స్ చెల్లించడం లేదని తెలియజేశారని తెలంగాణ స్కూల్స్, టెక్నీకల్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ పేర్కొన్నారు. దాదాపు 95.945 శాతం మంది అధ్యాపకులు వేతన సంఘ జీతాలు చెల్లించడం లేదని అన్నారు. ఇచ్చే జీతాలు కూడా సరిగ్గా చెల్లించడం లేదని ఉద్యోగులు వాపోతున్నారని పేర్కొన్నారు. టీ.జీ.ఏ.ఎఫ్ఆ.ర్.సీకి జీత భత్యాలు పెరిగవి జీతాలు ఖర్చు అధికంగా పెరిగావని తమ కాలేజ్ ల ఫీజులు పెంచండని తప్పుడు నివేదికలు ఇచ్చి విద్యార్థుల భవిష్యత్ మీద గుది బండ లక్షల రూపాయలు ఫీజులు పెంచు కోవాలని గత తొమ్మిది ఏళ్లుగా చూస్తున్నా రని అన్నారు. ఫారం 16, 26ఏఎస్ లో ఏముంది? అంత తప్పుడే ఒక్కరి జీతం కూడా వేతన సంఘ జీతాలు లేవన్నారు. అలాంటిది ఫారం 16, 26ఏఎస్ లో చూపించారన్నారు. ఒక కాలేజ్ లో ఒక అధ్యాపకుడు జీతం రూ.35000 కానీ అతని అకౌంట్లో ప్రతి నెల రూ.80,000 జమ అయినట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. అంటే రూ.45000 పక్కా దారి పట్టాయని ఆరోపించారు. కాగితం పత్రం లేకుండానే డొనేషన్లకి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి కాలేజ్ లు ఫీజు లక్షల్లో, డొనేషన్ 5-20 లక్షల దాకా వసూలు చేస్తున్నారని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త కోర్సులకు భారిగా ఖర్చు అవుతుందని చెప్తున్న వారు అసలు వాటికి సరైన అధ్యాపకులు లేకపోవడం గమనార్హం అని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు (పటేల్) సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్



కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు (పటేల్) సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియమితులైన సందర్భంగా గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని కుల బాంధవులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతపంటి భూమయ్య, తెల్ల హరికృష్ణ, నాయుడు, శ్రీనివాస్, సత్యనారాయణ, చాట్ల రవి, అల్లం మహేష్, ఇప్ప రాకేష్ పటేల్, నిర్మల్ శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్, కుమార్, శేఖర్, సుప్రీత్, వంశీ, యశ్వంత్ తదితరులు వారితోపాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతుల రాజేందర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, సంఘం ఐక్యతకు పాటుపడడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## ప్రతీ పేదవాడికి 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు

**ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



శామీర్ పేట్, జూన్ 26,(ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.గురువారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవర యంజాల్ శివ శివాని కాలనీ, సింగాయి పల్లి లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఇళ్లు రానివారు బాధపడొద్దు,విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు వస్తాయని,ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు.రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్,హౌసింగ్ పిడి రమణ మూర్తి ,హౌసింగ్ డిఈ అశోక్ ,హౌసింగ్ ఏఈ కమలాకర్ ,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్ ,వార్డుల ఆఫీసర్లు పురుషోత్తం ,రేణుక ,ఇందిమ్మ కమిటీ సభ్యులు ఎల్లెంకి భారతి ,పారనంది బాల్ రాజు ,మహమ్మద్ జాఫర్ ,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,కేశవులు ,స్థానికులు పనగట్ల శ్రీనివాస్ రెడ్డి ,బర్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఎఫ్) ని మంజూరు చేయించి . కావున నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/ రూ -, తొండం పోచమ్మ - రూ 30,000/-, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి- రూ 60,000/-, సోమన్న సాకేత్ రెడ్డి - రూ 29,000/-, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి -రూ 25,000/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ ఎల్లమ్మ -రూ 60,000/- సిఎంఆర్ ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పందరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మండల ప్రత్యేక అధికారి మాధవరావు**

**ఎంపీడీవో రాధారాణి**

**పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం**

**పారిశుద్ధ్య పనుల పట్ల మరింత దృష్టి సారించాలి**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలి**



**యాచారం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** వానాకాలంలో గ్రామాల్లో లక్ష్యాన్ని మించి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వన మహోత్సవంలో మొక్కల పెంపకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అంశాలను సమావేశంలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో వన మహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లోనీ నర్సరీల ద్వారా దాదాపు లక్ష 80 వేల మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ అధికారులచే కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే గత వారం రోజుల క్రితం మొక్కలు నాటడం కోసం 10,900ల గుంతలు పూర్తయినట్లు చెప్పారు. చిన్న మొక్కలను రైతుల పొలాల్లోనూ, ఇంటికి ఆరు మొక్కలు చొప్పున ఇళ్లల్లోనూ, పెద్ద మొక్కలను రోడ్డుకి ఇరువైపులా ఇతర అన్ని స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు చెప్పారు. లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం వహించకుండా నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేలా గ్రామాల్లో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వానా కాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణను మరింత వేగవంతం చేయాలని చెప్పారు. వానాకాలంలో ఈగలు దోమలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత వల్లే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు వైద్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, వైద్యాధికారులు, ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# చేవెళ్లకు వ్యవసాయ శాఖ మంత్రి రాక



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దేవుని ఎర్రవల్లి వార్డులో ఈనెల 28 న పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొంటారని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని ప్రజాప్రతినిధులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# గున్గల్ జడ్పీ హైస్కూల్లో బేస్ లైన్ సర్వే నిర్వహణ

**వివరాలు సేకరించిన సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ రజనికాంత్**

**కార్యక్రమాలకు తోడ్పడుతున్న సిజిఆర్ సంస్థకు అభినందనలు**

**ప్రధానోపాధ్యాయులు అల్వాల పాండురంగారెడ్డి**




**యాచారం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న (వైఈఎల్పి) యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా గురువారం గున్గల్ జడ్పీ హైస్కూల్లో సిజిఆర్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రజనికాంత్ బేస్ లైన్ సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానోపాధ్యాయులు అల్వాల పాండురంగారెడ్డి ద్వారా వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్, డిక్లేర్ నో ప్లాస్టిక్ జోన్, డిక్లరేషన్ ఆఫ్ మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్, సాయిల్ అండ్ సీడ్ మ్యూజియం,

మెడిసినల్ గార్డెన్, రెన్యువల్ ఎనర్జి (సోలార్),ప్లాంటేషన్, ప్రిపరేషన్ ఆఫ్ విలేజ్ జియోగ్రఫీ మ్యాప్ అండ్ రిపోర్ట్, ప్లాంటేషన్ వంటి కార్యక్రమాల నిర్వాహణకు తోడ్పడుతున్నందుకు సిజిఆర్ సంస్థకు పాఠశాల తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.

సిజిఆర్ సంస్థకు పాఠశాల తరఫున పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీచర్లు ఉదయ కుమారి, జ్యోతి రాణి, జంగయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు... భవితే ముద్దు

**చేవెళ్ల ఎస్ఐ శిరీష**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ**




**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐసిడిసి ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎస్ఐ శిరీష పాల్గొని మాట్లాడుతూ... భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అందులో భాగంగానే కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత, అధ్యాపకులు డాక్టర్ రమేష్, జూనియర్ కాలేజ్ ఇన్చార్జి శ్రీనివాస్, బుచ్చయ్య, ఏడబ్ల్యూపిఎస్ ఉమా రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకై అందరూ సహకరించాలి

**గున్గల్ మోడల్ స్కూల్లో మాదకద్రవ్య దుర్వినియోగ దినోత్సవం**

**మాదకద్రవ్యాలు వద్దు - జీవితం ముద్దు అంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ**



**యాచారం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గున్గల్ మోడల్ స్కూల్లో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్నవారు నిషేధిత మాదకద్రవ్యాలు సమాజంలో తీసుకువచ్చే ప్రధాన సమస్యలు, అక్రమ మాదకద్రవ్యాల వాడకం దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వాడకంతో యువత నేడు అర్ధాంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో వచ్చే రుగ్మతలు ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపుతాయని శరీర భద్రతతోపాటు మానసిక ఆరోగ్యానికి హానికరంగా ఉంటాయన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. 'మాదకద్రవ్యాలు వద్దు – జీవితం ముద్దు'

అంటూ సామూహిక ప్రదర్శన ద్వారా విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ నందీశ్వర్ రెడ్డి, పాఠశాల హెచెం, టీచర్లు, సూపర్వైజర్ తులసి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలి

**ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమావేశం**

**నిషేధిత జాబితాలోంచి రైతుల పేర్లు తొలగించాలి**

**రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి**

**భూముల్ని ఆన్లైన్లో నమోదు చేసి అన్ని హక్కులు కల్పించాలి**



**యాచారం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఫార్మా రైతులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి ఉండాలని ఫార్మాసిటీ భూసేకరణ కోసం రైతుల వద్ద నుంచి ఇవ్వని భూములను రైతులకు వదిలివేయాలని ఫార్మా భూ బాధిత రైతులు అన్నారు. గురువారం మేడిపల్లిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల రైతుల సమావేశం నిర్వహించారు. ఫార్మాసిటీ వ్యవహారంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని మండిపడ్డారు. నిషేధిత జాబితా నుంచి రైతుల భూములు రైతులు అన్ని హక్కులు కోల్పోతున్నారని ఈ క్రమంలో నిషేధిత భూముల్ని ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు అన్ని హక్కులు కల్పించాలని చెప్పారు. వెంటనే హైకోర్టు జారీ చేసిన ఆర్డర్ ను దిక్కరించకుండా రైతుల భూములు ఆన్లైన్లో ఎక్కించి రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని ఏళ్లుగా లబ్ధి పొందే సంక్షేమ పథకాలకు రైతులు దూరమయ్యారని ఇంతకుముందు లబ్ధి పొందని రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. ఇప్పటికైనా కాలయాపన మాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించి రైతులకు అన్ని హక్కులు కల్పించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకుని పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. సమావేశంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో తిరుగులేని శక్తిగా

# భారత్ అభివృద్ధి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గగన్ పహాడ్ లో మొక్కలు నాటిన రాజ్ భూపాల్ గౌడ్, బుక్క వేణుగోపాల్**



**రాజేంద్రనగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో తిరుగులేని శక్తిగా భారత్ అభివృద్ధి చెందుతుందని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికసిద్భారత్ అమృత కాలం సేవ పరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం అమలు చేసిన మైన పథకాల సందర్భంగా మహిళలకుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూ రెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ గగన్ పహాడ్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చి 11 సంవత్సరాలు పూర్తిచేసుకుని ప్రజల సంక్షేమ ప్రభుత్వంగా దేశ ప్రజలు అందరు మెచ్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేరుగా పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి



చెందిందని ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. రాబోయే ఐదేళ్లలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ 2 దేశంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిపై ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అబద్ధాలు కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు సుధాకర్ అడిగే రాజు, జోగు రవి, జయానందరెడ్డి, విజయ్ కుమార్, వెంకటరమణ గుప్తా, సంతోష్ గౌడ్, నరసింహ, అంజి, నగేష్, శ్రీనివాస్, రాములు యాదవ్, జోగు విజయ్, నందు, వేణు కుమార్, రామారావు, గణేష్, కొండల, నర్సిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

**చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్**

**తంగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ**







**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు దాత కృష్ణారెడ్డి సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగ్ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పామేన భీమ్ భరత్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని దాతలు కృష్ణారెడ్డిని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్యార్థి దశ నుంచి బాగా చదివి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యని అందిస్తూ మధ్యాహ్న భోజనం రాగిజావ లాంటి ఎన్నో కార్యక్రమాలను పాఠశాలలో విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పురం దాస్, చేవెళ్ల మాజీ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, స్కూల్ బ్యాగ్ నోట్ బుక్స్ దాత ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి, తలారం హెచ్ఎం రాజశేఖర్, జాకీర్ గయాస్ శ్రీనివాస్ రెడ్డి అంజద్ ఫయాజ్ రాజేందర్రెడ్డి రాఘవేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు అనసూయ రామచంద్రయ్య మోహన్ గ్రామ కార్యదర్శి శేఖర్ గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.